14. తొందరపాటు తగదు

పికారుగా ఒక చిట్టెలుకా
పొలాల గట్టున పోతుంటే
నింగి ఎగిరే కాకమ్మా
నేలవాలీ నోటను బట్టీ
ఇట్టేపైకి ఎగిరింది.

చిగురు మామిడీ కొమ్మలలో
కోకిల కుహూ అని అంటుంటే
పోటీ చేయగ తలచింది
తానూ ''కావ్'' అని పాడింది
నోటిలోని ఎలుక జారింది
కలుగులోకి చరచర దూరింది.

వినండి – చెప్పండి.



1. చిట్టెలుక షికారుకి ఎక్కడికి వెళ్ళింది?
2. నీ వెప్పుడైనా షికారు కెళ్ళావా?
3. ఎవరితో వెళ్ళావు?
4. ఎక్కడికి వెళ్ళావు?

- నింగి అంటే ఆకాశం. నింగిలో ఎగిరే పక్షుల పేర్లు చెప్పండి.
- కొమ్మల్లో కూసే పక్షి ఏది?
- ఎలుక ఎక్కడ ఉంటుంది?
- దూరదర్శినిలో నీవు చూసిన కార్టూన్ కథలను చెప్పు.
- పక్షుల అరుపుల్ని రాయండి.

  కోకిల ..... కాకి ..... కోడిపుంజు .....

కింది చిత్రాలను చూసి కథను చెప్పండి. పేరును రాయండి.